ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.24.08.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ తన సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే మంత్రంతో ప్రపంచాన్ని అభివృద్ధి బాటలో నడిపించగలదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. అంతరిక్షంలో కీలక రహస్యాల అన్వేషణకు సిద్ధం కావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు.
3. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు ఢిల్లీ అసెంబ్లీలో రెండు రోజుల పాటు జరిగే అఖిల భారత స్పీకర్ల సదస్సును ప్రారంభిస్తారు.
4. ఫిజి ప్రధానమంత్రి సితివేని రబుక ఈరోజు నుండి మూడు రోజుల పాటు భారత్ లో పర్యటిస్తారు.

---------------------

**REV. PM - ECONOM**

బారత్ తన సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే మంత్రంతో ప్రపంచాన్ని అభివృద్ధి బాట పట్టేలా చేయగల స్థితిలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ప్రపంచ నాయకుల వేదికను ఉద్దేశించి మాట్లాడుతూ మోదీ... GST సంస్కరణ ప్రక్రియ దీపావళికి ముందు పూర్తవుతుందని మోదీ అన్నారు.

**SB PM MODI**

క్లీన్ ఎనర్జీ, క్వాంటం టెక్నాలజీ, బ్యాటరీ నిల్వ, ఆధునిక పరికరాలు, బయోటెక్నాలజీ వంటి రంగాలలో పరిశోధన, అభివృద్ధిలో పెట్టుబడులు పెంచాలని ప్రధానమంత్రి ప్రైవేట్ రంగానికి పిలుపునిచ్చారు. ఇది అభివృద్ధి చెందిన భారత్ సంకల్పాన్ని బలోపేతం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం సమగ్రమైన కొత్త సంస్కరణలను తీసుకురాబోతోందని ప్రధాన మంత్రి చెప్పారు.

భారత్ త్వరలో ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని అన్నారు.

**SB PM MODI**

**NSD**

**-----------------------**

**PM-DEEP SPACE**

అంతరిక్షంలో కీలక రహస్యాల అన్వేషణకు సిద్ధం కావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. నిన్న జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ఒక వీడియో సందేశంలో, భారత్ ఇప్పటికే చంద్రుడు, అంగారక గ్రహానికి చేరుకుందని, ఇప్పుడు మనం అంతరిక్షంలోని కొత్త ప్రాంతాలను అన్వేషించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. సెమీ-క్రయోజెనిక్ ఇంజిన్లు, ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ వంటి సాంకేతిక పురోగతి పరిజ్ఞానాలలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధానమంత్రి చెప్పారు. మన శాస్త్రవేత్తల ఎనలేని కృషితో దేశం అతి త్వరలో గగన్‌యాన్ మిషన్‌ను ప్రారంభించనుందని, రాబోయే సంవత్సరాల్లో, సొంత అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించనుందని మోదీ చెప్పారు. రాబోయే ఐదు సంవత్సరాలలో ఐదు అంతరిక్ష యూనికార్న్ లను నిర్మించడానికి ప్రైవేట్ రంగం ముందుకు రావాలని ప్రధానమంత్రి కోరారు. ప్రస్తుతం ప్రతి సంవత్సరం ఐదు పెద్ద ప్రయోగాలు జరుగుతున్నాయని చెప్పారు. ప్రైవేట్ రంగం నిర్మించిన తొలి PSLV రాకెట్‌ను త్వరలో ప్రయోగించనున్నట్లు కూడా మోదీ ప్రకటించారు. భారత్ మొట్టమొదటి ప్రైవేట్ కమ్యూనికేషన్ ఉపగ్రహం కూడా అభివృద్ధి దశలో ఉందని మోదీ తెలిపారు.

**SB PM MODI**

**\ NSD**

**-----------------------**

**AMIT SHAH-SPEAKERS CONFERENCE**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు ఢిల్లీ అసెంబ్లీలో రెండు రోజుల పాటు జరిగే అఖిల భారత స్పీకర్ల సదస్సును ప్రారంభిస్తారు. దేశంలో తొలిసారి స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించిన విఠల్‌భాయ్ పటేల్ శతాబ్ది స్మారకార్థం ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. 29 రాష్ట్ర అసెంబ్లీల

స్పీకర్లు, ఆరు రాష్ట్రాలలోని శాసన మండలి చైర్మన్లు, వైస్ చైర్మన్లు ఈ సదస్సుకు హాజరవుతారు.

విఠల్‌భాయ్ పటేల్ జీవితం, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్ర ఆధారంగా ఒక ప్రదర్శన, ప్రత్యేక డాక్యుమెంటరీ, స్మారక తపాలా బిళ్ళను విడుదల చేయనున్నట్లు ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తా తెలిపారు. ఈ సదస్సు ముగింపు సమావేశానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షత వహిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెఖావత్, కిరణ్ రిజిజు, లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా పాల్గొంటారు.

**NSD**

------------------------

**FIJI PM - INDIA VISIT**

ఫిజి ప్రధానమంత్రి సితివేని రబుక ఈరోజు నుండి మూడు రోజుల పాటు భారత్ లో పర్యటిస్తారు. ఆయనతో పాటు ఆయన భార్య సులుయేటి రబుక కూడా ఉంటారు. ఈ ప్రతినిధి బృందంలో ఆరోగ్య, వైద్య సేవల మంత్రి రతు అటోనియో లాలబలావు, సీనియర్ అధికారులు ఉంటారు. రబుక ప్రధానమంత్రి హోదాలో భారత్ కి రావడం ఇది తొలిసారి అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఫిజి ప్రధాన మంత్రి రేపు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో చర్చలు జరపుతారు. అలాగే  రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కూడా కలుస్తారు. ఈ పర్యటన భారత్, ఫిజి మధ్య దీర్ఘకాలిక శాశ్వత సంబంధాలను బలేపేతం చేస్తుందని బావిస్తున్నారు.

**NSD**

------------------------

**IMD-WEATHER**

రాజస్థాన్‌లో ఈ రోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. రాబోయే ఐదు రోజుల్లో దేశంలోని తూర్పు, మధ్య ప్రాంతాలలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. తూర్పు మధ్యప్రదేశ్, గుజరాత్, హర్యానా, చండీగఢ్

ఉత్తరాఖండ్, పశ్చిమ రాజస్థాన్‌లలో ఈ రోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

-----------------------

**REV. JAISHANKAR- EARLY**

భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. దేశంలోని రైతులు, చిన్న ఉత్పత్తిదారుల ప్రయోజనాలను కాపాడటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. న్యూఢిల్లీలో నిన్న జరిగిన ET వరల్డ్ లీడర్స్ ఫోరం 2025ను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, అమెరికాతో చర్చలలో భారతదేశం తన లక్ష్యాల గురించి స్పష్టంగా ఉందని, జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి అన్నారు. ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాలు జాతీయ ప్రయోజనాలకు సంబంధించినవని చెబుతూ...ప్రభుత్వం స్వయం సమృద్ధి ఆత్మనిర్భర్తకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు.

**NSD**

-----------------------

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ నెల 31న ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 125వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

-----------------------

**KHELO INDIA - WATER SPORTS FESTIVAL**

జమ్మూ కాశ్మీర్, శ్రీనగర్‌లోని ఐకానిక్ దాల్ సరస్సులో మూడు రోజుల పాటు జరిగిన "ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్" నిన్న ముగిసింది. శ్రీనగర్‌లో జరిగిన మొదటి ఖేలో ఇండియా వాటర్ స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో మధ్యప్రదేశ్ 10 బంగారు పతకాలతో సహా 18 పతకాలను గెలుచుకుని టాపర్‌గా నిలవడంతో పాటు ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుని పతకాల జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది.

**NSD**

**----------------------**

**SHUKLA MP-I 24.08.2025**

**REV. PM - ECONOMY**

Prime Minister Narendra Modi has said that guided by the mantra of reform, perform, and transform, India is in a position to help lift the world out of slow growth. Addressing a World Leaders Forum in New Delhi, he said, India will soon become the world's third-largest major economy, and is on the way to becoming a developed nation by 2047. Mr Modi said, the next-generation GST reform process, which seeks to make the law simpler, will be completed before Diwali and bring down prices.

Prime Minister also called upon private sector to increase investment in research and development in sectors like clean energy, quantum technology, battery storage, advanced materials and biotechnology. This will strengthen the resolve of a developed India, he said. Prime Minister said, government is going to bring a comprehensive new set of reforms. With this arsenal of next-generation reforms, manufacturing in India will increase, market demand will rise, the industry will receive a new boost, new employment opportunities will be created, and both Ease of Living and Ease of Doing Business will improve, he pointed out.

Regarding the fundamentals of the economy, Mr Modi said Indian companies are raising record funds from the capital markets, banks are stronger than ever before, inflation is very low, and interest rates are also low. Prime Minister said, current account deficit is under control, forex reserves are also robust, and every month lakhs of domestic investors are

investing thousands of crores of rupees in the market through SIPs. He said, India is working with full force toward its goal of becoming a developed nation by 2047, and the basis of a developed India is a self-reliant India. Mr Modi also pointed out that the country needs to focus on three parameters for a self-reliant India -- speed, scale, and scope. He said India developed its entire 5G stack domestically and is now rapidly working on Made-in-India 6G technology.

**Agencies/CB/Suparna/Pallavi/0600**

**SHUKLA:: KAMINI MP-I**
**24.08.2025**

**PM-DEEP SPACE**

Prime Minister Narendra Modi has called upon scientists to prepare for the exploration of deep space as these unexplored areas hold vital secrets for the future of humanity. In a video message on National Space Day yesterday, Mr Modi said, India has already reached the Moon and Mars, and now it is time we must explore deeper regions of space. Prime Minister announced that India is rapidly advancing in breakthrough technologies such as semi-cryogenic engines and electric propulsion. He said, with the dedicated efforts of our scientists, India will very soon launch the Gaganyaan mission and, in the coming years, build its own space station. Mr Modi also invited young citizens to join India's 'astronaut pool' and help give flight to the country's aspirations. Prime Minister urged the private sector to come forward and build five space Unicorns in the next five years. He said, at present, we have five big launches every year; can we scale it to 50 rockets every year, that is one per week. Prime Minister highlighted that over 350 startups are emerging as engines of innovation and acceleration in space technology. He also announced that the first PSLV rocket built by the private sector will soon be launched. Mr Modi expressed happiness that India's first private communication satellite is also under development and said preparations are underway to launch an earth observation satellite constellation through public-private partnership. He said, a vast opportunity is being created for India's youth in the space sector. The PM highlighted that India has become the fourth country in the world to possess docking-undocking capabilities in space. Mr Modi said,

space-tech is increasingly becoming an integral part of governance in India.
He cited the examples of satellite-based assessment in crop insurance schemes, satellite-enabled information and safety for fishermen, disaster management applications, and the use of geospatial data in the PM Gati Shakti National Master Plan.

**PIB/NET/CB/0530**

**FIJI PM - INDIA VISIT**

Prime Minister of Fiji, Sitiveni Ligamamada Rabuka, will be on a three day visit to India beginning today. He will be accompanied by his spouse Sulueti Rabuka. The delegation will include Minister of Health and Medical Services, Ratu Atonio Lalabalavu and senior officials.

External Affairs Ministry said in a statement that this would be the first visit to India by Prime Minister Rabuka in his present capacity. During his visit to New Delhi, the Fiji Prime Minister is scheduled to hold talks with Prime Minister Narendra Modi tomorrow. He will also call on President Droupadi Murmu.

The visit underscores the longstanding and enduring ties between India and Fiji. It reaffirms the continued commitment of both countries to further strengthen the bilateral relationship across all sectors and deepen close people-to-people ties.

**CB/Suparna/Mail/0353**

**SHUKLA MP-I**
**24.08.2025**
**AMIT SHAH-SPEAKERS CONFERENCE**

Union Home Minister Amit Shah will inaugurate a two-day All India Speakers Conference at the Delhi Assembly in the national capital today. The conference is being organized to commemorate the centenary year of Vitthalbhai Patel assuming the office of Speaker of the Central Legislative Assembly as the first elected speaker in the country. Speakers of 29 state assemblies and chairmen and vice chairmen of legislative councils in six states will attend the conference.

Delhi Assembly Speaker Vijender Gupta informed that an exhibition, a special documentary and a commemorative postage stamp will be launched based on Vitthalbhai Patel's life, parliamentary contribution and role in the freedom struggle. He added that Lok Sabha Speaker Om Birla will preside over the closing session of the Conference. The keynote speakers at the event include Rajya Sabha Deputy Chairman Harivansh Narayan Singh; Union Ministers Gajendra Singh Shekhawat and Kiren Rijiju; former Lok Sabha Speaker Meira Kumar; Delhi Lieutenant Governor Vinai Kumar Saxena and Delhi Chief Minister Rekha Gupta.

**CB/0345**

**SANJIO EP-1 23.08.2025**
**IMD-WEATHER**

National Capital Delhi today witnessed heavy rainfall in the evening. According to the India Meteorological Department (IMD), numerous locations in Delhi may experience one or two periods of light to moderate rain or thundershowers in the coming two days. An intense rain spell is also likely in isolated places. The weather department has forecast that extremely heavy rainfall is expected over East Rajasthan tomorrow. The met department has said that light to moderate rainfall at isolated places of east and central parts of the country is expected during the next five days.

The weathermen has also predicted that East Madhya Pradesh, Gujarat, Haryana, Chandigarh Uttarakhand and West Rajasthan will experience heavy to very heavy rainfall tomorrow.

**<><>AMAN/1924**